౨౦.

# ప్రతి వ్యక్తి శాంతి కోరుకుంటాడు

సకల విద్యలు నేర్చి సభ జయించగవచ్చు
శూరుడై రణమున పోరవచ్చు
రాజరాజై పుట్టి రాజ్యమేలగవచ్చు
హేమభూదానముల్ యీయవచ్చు
గగనంపు చుక్కలు గణియింపగావచ్చు
జీవరాసుల పేర్లు చెప్పవచ్చు
అష్టాంగవిద్యలనన్ని నేర్వగవచ్చు
చంద్రమండలయాత్ర సలుపవచ్చు
కాని దేహేంద్రియాదుల కట్టిపెట్టి
మనసు నిల్పియు నంతర్ముఖము చేసి
అనవరత నిశ్చలంబైన ఆత్మలగుచు
నిలువగాలేరు మానవుల్ నియతితోడ.

ప్రేమస్వరూపులారా!

ఈనాటి ప్రపంచమునందు శాంతి నిమిత్తమై ప్రతి వ్యక్తి కూడను అనేక విధములైనటువంటి సాధనలు సలుపుతున్నారు. 'శాంతి' సాధనలచేత లభ్యమయ్యేటటువంటిది కాదు. చదువు సంధ్యలచేత ప్రాప్తించేటువంటిది కాదు. అధికార పదవులచేత అందుకునేటువంటి కాదు. కానీ ఒక్క దైవానుగ్రహము చేతనే ఈ శాంతిని పొందటానికి వీలవుతుంది.

## కోరికల అదుపే శాంతికి మార్గం

ఈనాటి మానవుడు శాంతిని పొందాలని ఆశిస్తూ ఉన్నప్పటికిని అడ్డు మార్గములెన్నియో దీనికి అడ్డు తగులుతున్నవి. మీరందరు రైల్వే ప్రయాణము చేస్తున్న

srisathyasaivachanamrutam

సమయములో ఆ బోర్డుయందు మీరు చూచి ఉంటారు. Less luggage, more comfort, make travel a pleasure. ఈనాటి మానవునియొక్క కోరికలు మితి మీరి పోయినవి. ఈ మితి మీరి పోయినటువంటి కోరికల వల్ల మానవుడు గతి తప్పి, మతి తప్పి, స్థితి తప్పి అశాంతిని అనుభవిస్తున్నాడు.

కనుక, మొట్టమొదట మానవుడు కోరికలను కొంతవఱకు అదుపులో పెట్టుకున్నప్పుడే కొంతవఱకైనా శాంతి మనకు చేకూరుతుంది. కనుక మానవుడు తమ కోరికలను అదుపులో ఉంచుకొని దైవానుగ్రహ నిమిత్తమై కొన్ని విధములైనటువంటి ప్రయత్నములు చేయాలి. ఈనాటి ప్రపంచమునందు దూషణ, భూషణ కోసమై మానవుడు అమితంగా కృంగిపోతున్నాడు.

ఈ విధమైనటువంటి దూషణ భూషణ నిమిత్తమై కృంగి, పొంగటం అనేటువంటిది చాలా బలహీనత. కేవలము విద్యద్వారా అతికట్టుకోవటం సాధ్యం కాదు. అష్టాదశ పురాణములు వ్రాసినటువంటి వ్యాసుడు కూడను అశాంతికి గురి అయ్యారు. వేదములను తర్జుమా చేసి విభజించినటువంటి వ్యాసుడే ఈ అశాంతికి గురి అయ్యారు. కడపటికి ఈ అశాంతిని ఈ దూషణ భూషణ తిరస్కారములయొక్క అనుగ్రహాన్ని కొంతవఱకు అరికట్టుకునే విధానమును తెలుపుమని నారదుని ప్రశ్నించాడు. నారదుడు చెప్పాడు. వ్యాసా! దూషణకు కృంగి పోకూడదు. భూషణకు పొంగి పోకూడదు. దూషణ భూషణ తిరస్కారములకు అతీతుడై ఉండాలి. అది ఏ విధంగా సాధ్యమవుతుంది మానవునకు? దూషించేటువంటి వ్యక్తి, దూషింపబడేటువంటి వ్యక్తి ఏ విధమైనా స్థితిలో ఉన్నారు అనేటువంటి సత్యాన్ని గుర్తించాలి. దేనిని దూషిస్తున్నారు మానవుడు? దేహాన్ని దూషిస్తున్నాడా? మంచిది. మన దేహాన్ని మనమే దూషించుకుంటున్నాము. మల మూత్ర దుర్గంధ మాంస రక్తములో కూడినటువంటి ఈ దేహము కేవలము పాంచ భౌతికమైన దేహము అని విమర్శించుకుంటున్నాము. ఇలాంటి సమయములో ఎదుటవ్యక్తి మన దేహాన్ని దూషించటము మనకు సహాయపడినట్లుగ ఉంటుంది.

పోనీ, లేక ఆత్మను దూషిస్తున్నాడా? దూషించేటువంటి వ్యక్తియందు

sri sathyasai vachanamrutam

దూషింపబడేటువంటి వ్యక్తియందు ఉన్నటితీ ఒకే ఆత్మ. కనుక ఈ ఆత్మ రీతిగా మనం విచారణ చేసినప్పుడు తనను తానే దూషించుకుంటున్నాడు. కనుక దూషణ కానీ, భూషణ కానీ, తిరస్కారము కానీ, పురస్కారము కానీ కేవలము దూషణకాని, భూషణ కానీ, తిరస్కారము కానీ పురస్కారము కానీ కేవలము దేహమునకు సంబంధించినటువంటిదే కానీ నాకు సంబంధించినది కాదు అనేటువంటి సత్యాన్ని గుర్తించి వర్తించాలి. నన్ను దూషిస్తున్నాడు అనేటువంటి అభిమానము పెంచుకున్నప్పుడు ఆ దూషణ నీకు చేరుతుంది. నన్ను కాదు అనేటువంటి దీనితో తిరస్కరించినప్పుడు నీకు ఏమాత్రము కూడను బాధ కలుగదు.

నీకు ఒక స్నేహితుడు రిజిష్టర్ కవర్ వ్రాశాడు. కానీ ఆ రిజిష్టర్ కవర్‌లోపల చాలా నిందిస్తూ వ్రాశాడు. ఆ నిందిస్తూ వ్రాసినటువంటియొక్క కవరును మనము అక్‌నాలెడ్జ్‌మెంటుపైన సైన్ చేసినప్పుడే ఆ కవరును మనకు ఇస్తాడు పోస్టుమేన్. కానీ నీవు అక్‌నాలెడ్జ్‌మెంటుపైన సైన్ చేయనప్పుడు ఆ లెటరు రీడైరెక్ట్ వ్రాసిన వాడికే పోయి చేరుతుంది.కనుక దూషణ అనేటువంటిది ఒక లెటరు. దీనికి నన్ను దూషణ చేస్తున్నాడు అనేటువంటి దీనిపైన అక్‌నాలెడ్ట్‌మెంటు పైన సైన్ చేస్తే అనగా నాకు చేస్తున్నాడు అనేటువంటి అభిమానం పొందితే అది నీకు చెందుతుంది. దానిని లెఖ్ఖచేయకుండ వదలిపెట్టితే రిడైరెక్టు. అతనికే పోయి చేరిపోతుంది. కనుక ఈనాటి యుగమునందు, ఈ పరిస్థితులయందు ఈ దూషణ, భూషణ, తిరస్కార, పురస్కరించుకొనియే, వారి అహంకార, మమకారమును పురస్కరించుకొనియే దూషణ, భూషణకు దిగుతున్నారు. దీనికి Reflection of the inner being అని వారియందు ఉన్నటువంటి ద్వేషమే మనకు రియాక్షన్‌గా దూషణ జరుగుతూ వుంటుండాది.

### దృష్టి యెట్టిదో సృష్టి అట్టిది / దృష్టిని బట్టే సృష్టి

ఒకానొక సమయములో కృష్ణుడు, దుర్యోధనుని పిలచి 'దుర్యోధనా, నాకు నీవు సహాయం చేయాలి' అన్నాడు. కృష్ణా, నీకు నేను సహాయము చేయుటమా! నాకెంతో గర్వంగా ఉంటుండాది. తప్పక చేస్తాను' అన్నాడు. 'అయితే నీవు రాజ్యములో సంచరించి ఈ రాజ్యములోపల ఎవరైనా మంచి వారు ఉన్నారేమో, ఒకరిని పట్టుకొని రమ్మన్నారు,

srisathyasaivachanamrutam

వెళ్ళాడు. సంచారము సలిపాడు, వచ్చాడు. కృష్ణా! ఎక్కడ చూచినా మంచి వారు నాకు లభించలేదు. ఎంతనో శ్రమపడి విచారణ సలిపాను. కానీ మంచివాడు నాకు చిక్కలేదు. అంతో ఇంతో మంచి ఉంటో ఈ దుర్యోధనునియందే ఉండవచ్చును అని తనను తాను వర్ణించుకున్నాడు. సరి, సంతోషించాడు ఇది దుర్యోధనునియొక్క reaction, reflection, resound.

ధర్మజుడిని పిలచాడు, ధర్మజా, నీవు ఒక సహాయం చేయాలి అన్నాడు. స్వామీ, నీకేమిటి, నేను సహాయం చేయటం ఏమిటి? సర్వ జగత్తును రక్షించేటువంటి ప్రభువు నీవైయుండగా నీకు నేను సహాయం ఏమిటి చేయడం? కానీ నా కోరికను నెఱవేర్చమని చెప్పాడు. తప్పక చేయగలను స్వామి! అన్నాడు. ఈ రాజ్యములో ఎవరైనా చెడ్డ వారున్నారేమో అని వెతుక్కొని రమ్మన్నాడు. ధర్మజుడు రాజ్యమంతా తిరిగాడు తిరిగి వచ్చి కృష్ణా! ఎక్కడ గానీ దుర్మార్గుడు నాకు కనుపించలేదు. ఏదో అంతో ఇంతో దోషముంటుంటే అది ధర్మజునియంబిరీ ఉండవచ్చును కానీ ఎవ్వరూ దోషులు కారు అన్నాడు.

ఇది రెండుకూడను దుర్యోధనునియొక్క ప్రభావము ధర్మజునియొక్క విన్నపము ఈ విధమైనటువంటియొక్క రియాక్షన్‌గా రూపొందుతూ వచ్చింది. ధర్మజుని దృష్టి మంచిదృష్టి, దుర్యోధనుని దృష్టి చాలా వికారమైన దృష్టి. వారి వారి రియాక్షన్, వారియొక్క రిసౌండ్, వారి వారి రిఫ్లెక్షన్ వారినుంచే ఆవిర్భవించినటువంటిది. కనుక ధర్మజుడు చెడ్డవాడు కాదు. కేవలం దృష్టి ఎట్టిదో సృష్టి అట్టిది. కనుక క్రియేషన్ అనేటువంటిది. సృష్టి అనేటువంటిది ప్రత్యక్షంగా లేదు. మన దృష్టిని పురస్కరించుకొనియే సృష్టి రూపొందుతూ ఉంటుంది. ఎలాంటి రంగు అద్దాలు ధరించినవారికి సృష్టి అలాంటి రంగుగా కనిపిస్తుంది. కనుకనే ఎవరెవరి దృష్టి ఎవరెవరి పాపము ఎవరెవరి మంచి, ఎవరెవరి చెడ్డ వారే చక్క చేసుకోవాలి. దీనిని పురస్కరించుకొనియే బుద్ధుడు సమ్యక్ దృష్టి అన్నాడు మన దృష్టిని మొట్టమొదట చక్క చేసుకొన్నప్పుడే సృష్టినంతా చక్క బరచినటువంటి వారమవుతాము. మన దృష్టిలో దోషముంచుకొని కేవలం సృష్టియంతా చక్కబడాలంటే ఏ రీతిగా చక్కబడగలదు?

**విశ్వాసమే విజయానికి మూలం**



srisathyasaivachanamrutam

కేవలం చెప్పవచ్చు కోటి, కానీ చెయ్యరు ఒక్కటీ! గొప్ప గొప్ప పండితులు కూడను, మేధావులు కూడను చెప్పగలరే కానీ చెయ్యలేరు. ఒక గొప్ప పండితుడు ఉండేటువంటి వాడు. ఆ పండితుని ఇంటికి నిత్యము ఒక గొల్లభామ పాలు తెచ్చి ఇచ్చేటువంటిది. ఒక దినము 7 గం॥లకు, ఒక దినము 8 గం॥లకు ఈ విధముగా వేర్వేరు కాలములో తెచ్చి అందిచ్చేది. ఆ పండితునికి కోపం వచ్చింది. అమ్మా! నాకు పూజకు సరియైనటువంటి కాలము నిర్ణయించుకున్నాను. ఆ సరియైన కాలమునకే నీవు పాలను అందించినప్పుడు నేను అభిషేకాది పూజలు సమర్పించి నేను ఆనందించగలను. నీవు వివిధకాలములో అందిస్తున్నావు కనుక నా పూజకు ఆటంకం జరుగుతున్నది అన్నాడు. ఆ గొల్ల పడచు చెప్పింది స్వామి! నేను వచ్చేటువంటి మార్గములో ఒక పెద్ద నది ఉన్నది అడ్డు. ఆ నదిలోపల పడవనుంచి నేను రావాలి. ఎవరైనా శ్రీమంతుడు. ఇంకెవరైనా ధనవంతులైన వారికి మొట్టమొదట ఆ పడవలో సీట్ యిస్తారు. రెండవ పర్యాయమే మా బోటి వారికిస్తుంటారు. కనుక నేను పడవలో వచ్చేటువంటి ప్రయాణం కనుక సకాలానికి రాలేక పోతున్నాను అనింది. ఆ పండితునికి కోపం వచ్చింది.

పిచ్చిదానా, చిన్న నదిని దాటడానికి పడవను నీవు ఆశ్రయించాలా? 'ఓం నమో నారాయణాయ' అని అనుకుంటూ వస్తే, నదియే నీకు దారినిస్తుంది అన్నాడు. ఈ అష్టాక్షర నామముచేత నీవు నదిని కూడను సులభంగా దాటి రాగలవు. సకాలములో రాగలవు, నా పూజను సకాలములో సలుపుకోగలను. అప్పుడు ఆ గొల్లపడుచు స్వామీ! ఈ సులభమైన మార్గము, ఈ యుక్తి మార్గము నాకు తెలియదు పూర్వము. పండితుని మాటను పూర్తిగా నమ్మింది, ఆ గొల్లపడుచు. రేపటినుండి దీనిని ఆధారం చేసుకొని నేను సకాలంలో పాలు తెస్తాను అని ప్రయాణం చేసింది. తను పోయేటప్పుడే ఈ నామముయొక్క మహత్యాన్ని రిహోర్సల్ అనగా పరీక్షించుకుంటూ పోయింది.

కన్నులు మూసుకుంది. 'ఓం నమో నారాయణాయ', 'ఓం నమో నారాయణాయ', 'ఓం నమో నారాయణాయ' అనుకుంటూ నడచుకుంటూ అవతలి ఒడ్డుకు చేరింది. ఆనాటినుండి సకాలమునకు ఆ గొల్లపడచు పాలు తెచ్చి ఇచ్చేది. ఈ సకాలమునకు తెస్తున్న దానిని చూచాడు. ఆశ్యర్యపడిపోయాడు. ఈ పండితుడు. ఇప్పుడు ఏ విధంగా వస్తున్నావు.

sri sathyasaivachanamrutam

సకాలానికి అని అడిగాడు. స్వామీ, మీ ఉపదేశ మంత్రాన్ని ఆధారం చేసుకొని నేను సకాలమనకు నడచి వస్తున్నాను. నదికూడను నాకు దారి విడుస్తున్నాది అన్నది. కానీ తను చెప్పిన నామముపైన తనకే నమ్మకం లేదు. ఆ పండితునకు అనుమానం కలిగింది. తక్షణమే ఆమె వెంట వచ్చాడు. నేను కూడ వస్తాను ఈనాడు నీ వెంట, ఎట్లు దాటుతానో చూస్తాం అన్నాడు. ఆమె నది దగ్గరకు వచ్చింది. తలపైన బుట్ట పెట్టుకుంది. కన్నులు మూసుకుంది. 'ఓం నమో నారాయణాయ', 'ఓం నమో నారాయణాయ' అనుకుంటూ నడచి అవతలి ఒడ్డుకు చేరుకుంది. ఎట్టి అనుమానము లేదు ఆమెకు, నిస్సందేహంగా అవతలి ఒడ్డుకు చేరుకుంది.

కానీ ఆ పండితుడు నది దగ్గరకు వచ్చేటప్పటికి ఉందులో నేను పడిపోతానో ఏమో అని పంచె పైకెత్తుకుని 'ఓం నమో నారాయణాయ' అని దూకాడు, పడిపోయాడు. కొట్టుకొని పోయాడు. చూశారా? కనుక విశ్వాసముతో నమ్మినటువంటివారు ఏ విధమైనటువంటి మార్గమునైనా గురువు చెప్పిన దానిని అనుసరిస్తూ ఉంటే తప్పక వారు గట్టెక్క గలరు. కానీ చెప్పిన గురువుకే దానిపైన విశ్వాసం లేనప్పుడు తను మునిగి పోతాడు. ఈనాటి వాతావరణము ఈ పరిస్థితిలోనే ఉంటున్నాది. 'చెప్పవచ్చు కోటి, చెయ్యరు ఒక్కటి' చెప్పుట సులభంబు చేయుట కష్టంబు, దాతకైనా, వారి తాతకైనా. ఎవ్వరికైన సరియే చెప్పినది చేసినప్పుడే అది సార్ధకం కాగలదు. ఈనాటి ప్రభావము, ఆధునిక ప్రభావము అత్యంత విలువైనట్టిది. కానీ విద్యార్థులయందు కానీ విద్యయందు కానీ విశ్వాసము అధికంగానే ఉంటున్నది. కానీ మధ్య మధ్య కొన్ని సంశయాత్ములై పోయి మునిగి పోతున్నారు. కనుకనే సంశయాత్మా వినశ్యతి. సంశయమునకు అవకాశమివ్వకుండ ఒక విధమైనటువంటి మాటపైననే నమ్మకాన్ని పటుత్వంగా చేసుకొని, దానిని ఆధారం చేసుకొని జీవించినప్పుడు ఎన్నింటినైనా మనం సాధించవచ్చును.

తాను వేసిన డ్రామాలో కూడను బ్లైండ్‌మాన్ వెళ్ళి జీసస్ దగ్గిర నాకు కన్నులిమ్మని కోరాడు. జీసస్‌కూడ అదే ప్రశ్నించాడు. నేనివ్వగలను అనే విశ్వాసం నీకున్నదా? నేను నీ దృష్టిని ఇవ్వగలను అనేటువంటియొక్క నమ్మకము నీకు ఉన్నదా? ఆ నమ్మకం ఉంటే నేనిస్తాను. ఆ నమ్మకము నీకు లేకపోతే నేనివ్వను అన్నాడు. నమ్మకం ఉంది అన్నాడు

srisathyasaivachanamrutam

తక్షణమే ఇచ్చాడు. అదే విధంగా నేను చూచుకుంటాను అన్నాడు. కానీ ఈనాడు

**నమ్మకమను రెండు నయనంబులే లేని**
**అంధులైరి మనుజులవనియందు**
**తాము చూడకున్న దైవంబు లేదకొ**
**తనకు లేదుగాని మనకు లేద!**

నమ్మకం అనేటువంటి కన్నులే లేనటువంటి గ్రుడ్డి వారుగా ఉన్నారు. నమ్మకం లేనప్పుడు ఎంత విశ్వాసం ఉండి ఏమి ప్రయోజనం? నమ్మకము. విశ్వాసము రెండు ఒకటే! భగవంతునిపైన విశ్వాసం ఉంది. కానీ మాటపైన నమ్మకం లేదు! కనుకనే వారికి, ఆ కుటుంబానికి ఆనాటి మొదలుకొని నేటివఱకు కూడను వారి కుటుంబములోని సమస్యలన్నీ కూడను క్షణక్షణాలతో తీరిపోతూ వచ్చింది. భగవంతుడు లోకములో మానవ ఆకారమును ధరించి జగత్ సంరక్ష నిమిత్తమై ధర్మ సంస్థాపన నిమిత్తమై అవతరిస్తూ ఉంటాడని.. ధర్మమనేటువంటిది క్షీణించేటువంటిది కాదు. క్షీణించేటువంటిదైతే అది ధర్మం కాదు. అయితే 'పరిత్రాణాయ సాధూనాం' సాధువును రక్షించే కోసమని కానీ 'సాధువు' అనగా సాధు వేషమును ధరించినటువంటివారు కాదు. ప్రతి ఒక్కరి హృదయమందు కూడను సాధుత్వం అనేటువంటి ఒక గుణమున్నటున్నది. కేవలము కాషాయ వస్త్రంబు కట్టిన మాత్రాన కరతళామలకంబు కాదు భక్తి!

**మాటలకు చేతలకు పొంతన ఉన్నవాడే సజ్జనుడు**

గీతను చేపట్టి కేకలు వేసిన పుణ్యము నీ ఇంట దొరకదు. చెప్పు మాటలకును, చేసెడి చేతలకు సమ్యమున్నవాడు సాధువగును. కనుకనే మానవునకు సంకల్పము, మాట పని – మూడింటియొక్క ఏకత్వమే నిజమైనటువంటి సాధుత్వం. అది నిజమైన ధర్మం.

The proper study of mankind is man. ఈ మంకీ మైండు అనేటువంటిది ఏమిటి? Thoughts, words, action - Education in Human Values అన్నారు. EHV అన్నారు. కానీ ఇది EHV కాదు 3HV!

**3H H-Heart, H-Head, H-Hand.**

srisathyasaivachanamrutam

కనుకనే ఇదియే నిజమైనటువంటి mankind. ఈ త్రిపుటియొక్క ఏకత్వమే నిజమైన మానవత్వం. ఇటువంటి మానవత్వం అనేటువంటి దానికి ఎట్టి అభ్యంతరములు వచ్చినప్పటికిని క్షణములో దానిని తప్పించుకోగలరు. మనసునందు ఏమైనా దోట్సు వుంటే ఎంతటి శక్తి అయినా కూడను వారిని రక్షించలేదు. పోజిటివ్ మంచి ఘవర్‌ఫుల్‌గానే ఉంటుంది. కానీ నెగెటివ్ సరియైనదిగా లేనప్పుడు ఈ పోజిటివ్ ఉండి ప్రయోజనం లేదు. కనుక నెగెటివ్ మంచిగా ఉంటుంది, పోజిటివ్ లేకపోతే నెగెటివ్ కూడను పని చేయలేదు. కనుక రెండింటియందు కూడను దివ్యమైనటువంటియొక్క ఏకత్వము అందులో ప్రసరించాలి.

మన బాడీ నెగెటివ్, ఆత్మ పోజిటివ్. కనుకనే 'దేహో దేవాలయ ప్రోక్తో జీవోదేవ స్సనాతనః' ఈ దేవాలయం బాగుండాలి. లోపల దైవము సరియైన స్థితిలో ఉంటుండాలి. కానీ కొన్ని దేవాలయములు పడిపోయుంటాయి. ఆ దేవాలయమునకు ఎవ్వరూ కూడ వెళ్లరు. కానీ కొన్నింటియందు దైవము సుందరముగా ఉంటాడు. కానీ దేవాలయములు సరియైన స్థితిలో ఉండదు. దేవాలయములు చాలా సుందరముగా కట్టి ఉంటారు, లోపల చూస్తే విగ్రహముండదు. ఈ విధంగా నెగెటివ్, పోజిటివ్ రెండింటికిని కలిగినటువంటి సంబంధబాంధవ్యాన్ని మనం గుర్తించి వర్తించాలి. అప్పుడే మనకు శాశ్వత శాంతి మనకు లభ్యమవుతుంది.

'శాంతి అనేటువంటిది కంటికి కనిపించేటువంటి వస్తువులయందు కానీ, వ్యక్తులతో కాని, విషయములతో కాని, మనకు ఆత్మశాంతి లభ్యము కాదు. ఇది ఏ వస్తువులకుకూడను ఇచ్చేటువంటి అధికారము లేదు. ఏ వ్యక్తులకు దీనిని ఇచ్చేటువంటి అధికారము లేదు. ఏ కర్మలకు కూడను దీనిని ఇచ్చేటువంటి అధికారము లేదు. కానీ ఇచ్చేటువంటి అధికారము కేవలము హృదయానికి మాత్రమే ఉంటుంది. అదియే కరుణ. ఆ కరుణ అనేటువంటి భావాన్ని మనం అభివృద్ధి పరచుకోవాలి. కానీ ఆ కరుణకు ఎక్కడుంది స్థానము? మన హృదయమునందే ఉంది కానీ బయట లేదు. అక్కడే నిజమైనటువంటి శాంతి ఉంటుంది. శాంతి నీలోపల ఉన్నది కాని బయట లేదు. బయటంతా No peace, only pieces! కనుక దివ్యత్వం అనేది సర్వత్ర ఉండినప్పటికిని, కొన్న చోట్ల మాత్రమే అది ప్రకాశంగా ఉంటుంది.

srisathyasaivachanamrutam

చూడూ, ఇదంతా వైర్ వేశారు. ఈ వైర్ లోపల కరెంటు వుంది.

ఒక చిన్న ఉదాహరణము. నా ముందు నీవు నిలబడు. నా ముందు నీవు నిలబడినప్పుడు నాయొక్క స్వరూపము నీ కనులలో కనిపిస్తుంది. కానీ నీయొక్క స్వరూపము నా కనులలో కనిపిస్తుంది. నీ స్వరూపము ఎక్కడ ఉంది? నాలో ఉంది! నా స్వరూపము ఎక్కడ ఉంది? నీలో ఉంది! ఈ రెండింటియొక్క ఏకత్వాన్ని గుర్తించినటువంటి వ్యక్తికి ఎక్కడైనా రెండూ ఒక్కటే! కనుక దైవత్వం సర్వత్రా వుంటుంది. నీ దృష్టి నాపైన పడినప్పుడే నా దృష్టి నీపైన పడుతుంది. అట్లు లేకుండా నీ దృష్టి మాత్రం దైవంపైన లేకుండా, దైవం దృష్టి నా పైన రావాలి అంటే ఎలా వస్తుంది? కనుకనే దైవం దృష్టి నీ పైన పడాలి అంటే నీ దృష్టికూడా దైవం పైన పడాలి. దీనికి తగినటువంటి ప్రయత్నము కూడను మనము చేయాలి. ఈ విధమైనటువంటి సాధనలచేతనే ప్రాచీన కాలమునుండి భారతదేశము అనేక విధములైనటువంటి అనుభూతులు పొందుతూ వచ్చింది.

కేవలము మానవత్వములో ఉండేటువంటి దివ్యత్వాన్ని మనం ఏ విధంగాను ప్రత్యక్షం చేసుకోలేము. ప్రాక్టికల్‌గా కొన్ని విధములైనటువంటి అనుభూతులు మనం అనుభవించాలి. కనుక మన అనుభూతులు మనం అనుభవించాలి అంటే దానిపైన పరిపూర్ణ విశ్వాసం ఉండాలి. దైవానికి చేత కానటువంటిది, ఒక్కటి కూడా లేదు ఈ జగత్తులో. ఏమైనా చేయగలడు. కానీ ఆ చేయించుకునే శక్తిని కూడ నీవు సంపాదించుకోవాలి. ఆ సంపాదనకు తగినటువంటి బుద్ధిని మనలో అభివృద్ధి పరచుకోవాలి.

**దుష్టసంకల్పములచేత దుఃఖితుడగును**
**సత్యసంకల్పముచేత సాధువగును**
**సకలసంకల్పశూన్యుడే శాంతినొందు**
**సత్యమును తెల్పు బాట శ్రీసాయి మాట.**

ఎందుకంటే దుర్గుణాలు లోపలనుంచుకొని దుష్టభావములచేత, దుష్ట సంకల్పములచేత దైవత్వం అనేటువంటిది చిక్కాలంటే ఎలా చిక్కుతుంది? దుష్టభావము ఉన్నటువంటి వానికి దుష్టసంకల్పములు ప్రత్యక్షం అవుతుంటాయి. అదియే తనయొక్క రియాక్షన్, రిసౌండ్,

srisathyasaivacharamrutam

రిఫ్లెక్షన్. అనగా ఏమిటి? రియాలిటి తనయందు ఉంటుండాది. తనయందు ఉన్నటువంటిది మంచిదే అయిపోతే రియాక్షన్ మంచిదిగానే ఉంటుంది. కానీ తనయందున్నటువంటిది చెడ్డగా ఉన్నప్పుడే చెడ్డ రియాక్షన్ మనకు వస్తుంది. కనుక యాక్షన్, రియాక్షన్ రెండింటినీ మరచి ప్రశాంతముగా ఉంటుంటే పవిత్రమైనటువంటి రూపాన్ని పొందగలవు. కనుక మానవునికి శాంతి కావాలనుకుంటే, శాంతి ఒక మార్కెట్టులో లభ్యమయ్యేటువంటిది కాదు లేక కంపెనీ సప్లై చేసేటువంటిది కాదు. లేక ఫ్రెండు గిఫ్ట్‌గా ఇచ్చేటటువంటిది కాదు, తనయందే ఉంటున్నది. తనయందే ఉన్నటువంటి దానిని తాను సాక్షాత్కరించుకోవాలి. అనగా మన సంకల్పాన్ని క్రమక్రమేణా తగ్గించుకునే ప్రయత్నం చేయాలి.

**మితిమీరిన ఆశలే అశాంతికి కారణం**

మనలో అనేక విధములైనటువంటి ఆశలు పెరిగినప్పుడు ఆత్మశక్తి క్రమక్రమేణా సన్నగిల్లుతుంది. ఎట్లనగా ఒక చిన్న ఉదాహరణము చూడండి. ఈనాడు మీకెన్నియో ఆశలు ఉంటున్నాయి. తెల్లవారి లేస్తూనే కాఫీ, టీ కావాలి. మరికొంచెం తరువాత ఒక సిగరెట్టో, బీడీనో కావాలి. ఇంకా కొంతసేపు అయిపోయేటప్పటికి ఏ పేకాటకో నీవు ప్రయత్నం చేస్తావు! లేకపోతే ఏ టీవినీ వేసుకొని కూర్చుంటావు. నీవు ఇన్ని అభ్యాసములు ఉన్నటువంటివాడవు, కొన్ని అభ్యాసములు తగ్గించుకో. ఈనాడే మీరు ప్రయత్నం చేయండి. టీ, కాఫీ, స్మోకింగ్, డ్రింకింగ్ ఇలాంటివాటిని తగ్గించుకొని చూడండి. రెండు దినములు చూడండి. మీ బుద్ధి కుశలత చాలా పెరిగిపోతుంది. కానీ ఇంటలిజెన్సు మాత్రమే కాదు ఆనందము కూడను ఆవిర్భవిస్తుంది.

ఈ మితిమీరినటువంటి కోరికలచేత వాంఛలచేత మన మతి గతి తప్పు తుంటాది. మతి గతి తప్పటం వల్ల స్థితి మరచిపోతున్నాము. నేను మానవుడు అనే స్థితి మరచిపోతున్నాము. 'మానవత్వం' అనే స్థితి మరచి పోయినప్పుడు మన జ్ఞానము అనే సంపత్తిని కూడను మనము కోల్పోతున్నాము. భగవంతుడు ప్రతి మానవునకు మతి, గతి, స్థితి, సంపత్తి నాలుగింటిని ఇచ్చాడు. కానీ దానిని కోల్పోవటం చేతనే మనయొక్క పరిస్థితి

srisathyasaivachanamrutam

ఈ విధంగా మారిపోతున్నాది. మిగిలినటువంటియొక్క వాంఛలు మాత్రము పెంచుకుంటున్నాము.

ఈ వాంఛలు అన్నీ కూడను కేవలము ఒక పశువాంఛలు! మృగవాంఛలు! ఈ మృగవాంఛలను మనము ఏమాత్రము ప్రవేశపెట్టకూడదు. మానవతా విలువలను మనము పెంచుకుంటూ రావాలి. అదియే సత్య, ధర్మ, శాంతి, ప్రేమ. మానవతా విలువలు పోవటం చేతనే పశువాంఛలు పెరిగిపోతున్నాయి. ఈ పశువాంఛలను పెంచుకొని కేవలము సుఖశాంతులు మనకు లభించాలంటే. ఏ విధంగా లభిస్తాయి? దుష్ట భావాలను మనం పెంచుకుంటున్నాము దుష్టస్థితిని మనము పెంచుకుంటున్నాము. దుష్టపనులు చేస్తున్నాము. మనకు శాంతి ఎట్లు లభ్యమవుతుంది? కనుకనే వ్యాసులవారు కూడను ఈ శాంతికి మార్గమేమిటని బోధించమని నారదుని ప్రశ్నించినప్పుడు, 'వ్యాసా! నీవు ఎన్నో పురాణములు వ్రాశావు. ఈ పురాణములయొక్క పరిస్థితిలోపల నీకు దైవత్వము సాక్షాత్కరించదు. నీవు స్మరిస్తూ, భజిస్తూ, లిఖిస్తూ నీవు భాగవతమును వ్రాయమన్నాడు.

**భాగవతము-అనే ఐదక్షరాలలో విశేషములు**

ఈ భాగవతములోపల మానవునికి ఆవిర్భవించినటువంటివి. ప్రవేశించినటువంటివి అన్ని విషయాలు పవిత్రమైనటువంటి మార్గాన్ని సూచిస్తాయి. దీనినే 'సీక్రెట్ టెక్స్ టూ' అంటారు. కానీ ఇది సీక్రెటు కాదు చాలా పవిత్రం అయినటువంటిది.

భ, గ, వ, త, ము - ఐదు అక్షరములు. ఈ ఐదు అక్షరములో మన పంచ ప్రాణములు. ఇవియే మన పంచ భూతములు. ఇవియే మన పంచ కోశములు. ఇవియే మన పంచ స్వరూపములు. ఇదియే పంచ స్థానములు కూడను. ఏమిటి స్థానము? భ-భక్తి, గ-జ్ఞానము, వ-వైరాగ్యము, త-తత్వము, ము-ముక్తి. ఈ ఐదు అక్షరములలోపలనే మనకు 'ముక్తి మార్గము' ప్రబోధించాడు.

ఈ ముక్తికి ఏది మొట్టమొదటిది? భక్తి. ఈ భక్తివలన మనకు ఏమి లభ్యమవుతుంది? ఈ భక్తి వల్ల మనకు ఒక శక్తి కలుగుతుంది. ఈ శక్తివల్ల ఒక రక్తి పుడుతుంది. ఈ రక్తి పెరిగే కొద్దీ విరక్తి కలుగుతుంది. విరక్తి పెరిగే కొద్ది వైరాగ్యం పుడుతుంది. కనుకనే మొట్టమొదట

srisathyasaivacahamrutam

భక్తి అనే భీజమును నాటాలి.

భక్తి అనే భీజమును నాటేటప్పటికి 'గ' కారము 'జ్ఞానము' అనేటువంటిది మనలో ఆవిర్భవిస్తుంది. ఈ జ్ఞానము ఏమిస్తుంది మనకు? 'జ్ఞానా ద్దైవతు కైవల్యం'. ఈ జ్ఞానము అనేటువంటిది రెండవ అక్షరము. 'వ' కారము. వైరాగ్యము రావాలి. ఎంతకాలమైనను మనం 'రాగం' లోనే ఉంటుంటే వైరాగ్యం మనకు ఎప్పుడు లభ్యమవుతుంది?

కనుకనే దీనిని వేదము కూడను 'నకర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానసుః'. ఈ వైరాగ్యం మనలో ఆవిర్భవించాలి. భక్తితో జ్ఞానము, జ్ఞానంతో వైరాగ్యం. వైరాగ్యం ద్వారా ఏమి కలుగుతుంది? 'తత్వం అసి' అది నేనే అనేటువంటి నమ్మకం వస్తుంది.

ఈ తత్త్వజ్ఞానం కుదిరిన తర్వాత ముక్తి సహజంగా మనకు లభ్యమవుతుంది. కనుకనే భ, గ, వ, త, ము అనేటువంటిది ముక్తిని పొందింప చేసేటువంటి మూలతత్త్వములు. దీంట్లో ప్రహ్లాదుని చరిత్ర అత్యవసరమైనటువంటిది. ప్రహ్లాదుడు కూడను అనేక విధములైనటువంటి భాదలకు గురైయ్యాడు. భక్తికి చాలా ఆటంకములు జరుగుతుంటాయి. కనుకనే the pleasure is an interval between two pains. ఈ భక్తి అనేది మనలో అభివృద్ధి కావాలనుకుంటే అనేక విధములైనటువంటి ఇక్కట్లు జరుగుతూ ఉంటాయి. ఎవరో ఈ ప్రహ్లాదునికి బాధలు పెట్టలేదు కన్న తండ్రియే బాధలు పెట్టుతూ వచ్చాడు. కారణం ఏమిటి? తనకు ఇష్టం లేనటువంటి, ద్వేషియైనటువంటి 'హరి'ని కుమారుడు స్మరిస్తున్నాడు. భగవంతునిపైన ద్వేషం పెంచుకోవటము మహాపాపం. కనుక భగవంతుడిని ద్వేషించాడు. కనుకనే హిరణ్యకశిపుడికి అనేక రకములైనటువంటి ఇక్కట్లు కలిగాయి.

రావణాసురుడుకూడా భగవంతుడైన రాముని ద్వేషిస్తూ వచ్చాడు. రాముడిని ద్వేషించి, సీత కావలెనని ఆశించాడు. సీత ఎవరి సొత్తు? రాముని సొత్తు! రాముని దూరం చేసి రాముని సొత్తైన సీత కావాలంటే ఎలా లభ్యమవుతుంది? కనుకనే భగవంతుడని ద్వేషించి ఏమియూ, ఎవరునూ సాధించలేరు. భగవంతుడిని ప్రేమించి సర్వులు



srisathyasaivachanamrutam

సాధించినటువంటి సత్ ఫలితములు ఎన్నియో ఉన్నాయి.

ప్రహ్లాదుడు భగవంతుడిని ప్రేమించాడు. కొండలపైననుంచి నెట్టించి నప్పటికిని, పాములతో కఱిపించినప్పటికిని, ఏనుగుచేత త్రొక్కించినప్పటికిని తనకే మాత్రము బాధ కలుగలేదు! కానీ తన కుమారుడైనటువంటి ప్రహ్లాదునకు లౌకికమైనటువంటి కామ, క్రోధ, మోహ, మద, మత్సర్యం అనేటువంటి గుణములను నేర్పమని చెప్పి చండ, అమార్కులకు బోధించాడు.

ఈ భక్తికి విరుద్ధమైనటువంటి మార్గమును బోధించమని చెప్పాడు. కానీ గురువులు ఎంత బోధించినప్పటికిని హృదయములో చేరలేదు. కారణం ఏమిటి? ఆ హృదయములోపల భగవత్ భావము నిండి ఉంది. దైత్య కుమారుడు, ఓ పన్నగ శాయీ, ఓ ధనుజ భంజనా, ఓ మహా ఆపద్‌శరణ్యా... తా కన్నుల నీరు లేదు. భయకల్ప సమేతుడు కాడు. ఓ భువరా! ఏమిటి ఈ ఆశ్యర్యం? ఏ విధంగా హింసించినప్పటికిని ఏ మాత్రము తను బాధ పడడు! కన్నుల నీరు లేదు. భయభ్రాంతులు లేవు! అతని నిండుగ హరినామము తప్ప మరొక నామమే లేదు.

**పరిపూర్ణ విశ్వాసమే దైవానుగ్రహ హేతువు**

ఈశ్వర నామాన్ని స్మరిస్తుండే వారికి సర్వైశ్వర్యములు కూడ లభ్యమవుతుంటాయి. కనుక మనకు జ్ఞానము ఒక సంపదే! మనకు సౌఖ్యము ఒక సంపదే! ఆరోగ్యము కూడను సంపదలే! జ్ఞాన సంపద, ఆరోగ్య సంపద, ఆనంద సంపద, శాంతి సంపద ఇవన్ని సంపదలక్రిందే చేరుతుంటాయి. కనుక మనకు ఏ విధమైనటువంటి శాంతి కావాలనుకున్నప్పటికిని దైవము సంసిద్ధంగా ఉంటాడు. కనుక మనము విశ్వాసాన్ని పెంచుకోవాలి. విశ్వాసము లేనట్టి మానవత్వము ఫలించదు. పరిపూర్ణ విశ్వాసంతో మనం నమ్మాలి. ఆ విధముగా ఉండినప్పుడే దైవం ఏ విధమైనటువంటి సంపదనైనా అందిస్తుంటాడు.

ఏదో నేను క్రియేట్ చేసిచ్చి దీనికి 'మందు' అని పేరు చెప్పాను. ఎందుకంటే వారికి ఆ మందుపైన నమ్మకం ఉన్నాది. అందువల్లనే హాస్పిటల్స్ అంతా ఎందుకు కట్టాలి? ఈ



sri sathyasai vahamrutam

విధంగా జబ్బులంతా నయం చేయవచ్చును కదా? హాస్పిటల్స్ ఎందుకు కట్టాలి? అనుకుంటారు. కానీ కొంతమందికి డాక్టర్స్‌పైన నమ్మకం ఉంటాది. కొంతమందికి ఔషదంపైన నమ్మకం ఉంటుంది. ఏ నర్స్ అనేటువంటిదో, డాక్టర్ అనేటువంటివారో ఏదో డిస్టిల్ వాటరును తెచ్చిపెట్టినా, వేసిన కూడను అ మందుతో బాగయిపోయిందని అంటారు!! మందుపైన ఉన్నటువంటి నమ్మకమే దీనికి మూలకారణము. కనుక నమ్మకమనుబడు రెండు నయనంబులే లేని అంధులైరి నేడు అవనియందు. దేనిపైన నమ్మకమున్నప్పుడే ఆ నమ్మకమే వారికి నివారణ కావిస్తుంది. ఆ నమ్మకమే వారికి ఆనందాన్ని అందిస్తుంది.

భగవంతుడు వచ్చేది, అవతారములు ధరించేది శారీరకంగా మానవులను సమీపం చేసుకొని సమీపత్వం ద్వారా ప్రేమతత్వాన్ని పెంచేందుకోసమని కేవలము సంభాషణంచేత కొంత చింతను పోగొట్టు కోవచ్చును. కేవలం సమీపత్వంచేత వారికి సంతోషాన్ని అందించ వచ్చును. దైవత్వం మానవత్వంతోనే వచ్చినప్పుడే మానవత్వానికి ఆనందం చేకూరుతుంది.

కనుకనే అవతారములంతా మానవ ఆకారము ధరిస్తూ వచ్చాయి. 'దైవం మానుష రూపేణ' ఆ మానవాకారముతో వచ్చినప్పుడే మానవులకు అతి సమీపంగా ఉండటానికి వీలవుతుంది. ఈ ఆకారము తప్ప మరొక ఆకారము వారిని సమీపానికి చేర్చుకోదు. కనుక సమీపత్వం అనేటువంటిది సాయుజ్యాన్ని అందిస్తుంది. సంభాషణ అనేటువంటిది చింతను తీరుస్తుంది. కేవలము దర్శించటము చేతనే పాపనాశనం కలుగుతుంది. ఏదో మనం తెలిసో తెలియకో అనేక పాపములు చేసి ఉంటాము. కనుక మానవుడు ఎప్పుడూ మూడు రకములైనటువంటి స్థితిని పొందాలి.

## దైవప్రీతి-పాపభీతి-సంఘనీతి

దైవప్రీతి, దైవప్రీతి ఉంటే నిజంగా నీకు పాపభీతి కలుగుతుంది. దైవప్రీతియే లేకపోతే పాపభీతియే మనకు లభ్యంకాదు. పాపభీతి కలిగినప్పుడు సంఘములో నీతిని పొందుతాము. కనుకనే దైవప్రీతి, పాపభీతి, సంఘనీతి ఈ మూడింటియొక్క జీవితమే మానవజీవితము. ఈ విధమైనటువంటి రీతిగా ఉన్నప్పుడు వ్యక్తి జీవితము, కుటుంబ

sri sathyasai vahini amrutam

జీవితము, సమాజ జీవితము-మూడు జీవితములు కూడను సార్థకం అవుతుంది. Individual, family ఇది అంతా కూడ society పైన ఆధారపడి ఉంటుంది. Society బాగుండినప్పుడే మన కుటుంబం బాగుంటుంది. కుటుంబం బాగున్నప్పుడే individual బాగుంటాది. కనుక ఈ పవిత్రమైనటువంటి నమ్మకమును అభివృద్ధి పరచుకొంటూ, మన సంస్కృతిని పోషించుకుంటూ, అనాదికాలంనుంచి అనేక మహర్షులు మహనీయులు, స్వాములు అంతా వృద్ధి అవుతూ వచ్చారు. ఈ విధమైనటువంటియొక్క భావన కలగటంచేతనే భారతేదేశంకు ఎన్ని చిక్కులు వచ్చినప్పటికినీ, ఎన్ని కష్టములు వచ్చినప్పటికిని యుగములు జరిగినప్పటికినీ, జగములు కదిలినప్పటికినీ మన సంస్కృతి ఏమాత్రము కూడను మార్పు కాలేదు.

ఈ భావన సుశాశ్వతమైనటువంటిది. ఇది చాలా ఉన్నతమైనటువంటిది. ఇది చాలా పవిత్రమైనటువంటిది. ఇది కేవలం ఆదర్శవంతమైనటువంటిది. అత్యద్భుతమైనటువంటిది. అమృతమయమైనటువంటిది. అమరత్వం పొందినటువంటిది.

ఇట్టి సంస్కృతికి మనము ఈనాడు వదులుకుంటున్నాము. కేవలము పాశ్చాత్య నాగరీకతకు మనం బానిసలం అయిపోయి తన సొంత సంస్కృతిని మాత్రం పూర్తిగా కోల్పోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. పాశ్చాత్త్యులందరు కూడను భారతీయ సంస్కృతిని విశ్వసించి, దానికోసం అనేక రకములైనటువంటి కష్టాలు పడుతున్నారు. లేకపోతే ఇంతమంది ఇక్కడకు రాగలరా? ఎన్నిసుఖములు, ఎన్ని సౌఖ్యములు, ఎన్ని ఆనందములు, ఎన్ని కంఫర్ట్స్‌లో ఉండేటువంటివారు! కానీ సర్వము త్యాగం చేసి ఈ కష్టములను, నష్టములను, దుఃఖములను అన్నింటిని వారు ఎదుర్కొంటున్నారు. ఒక్కతూరి 'when did you come' అని అడిగితే చాలు ఎంతో ఆనందాన్ని పొందుతున్నారు. ఒక్కతూరి మాట్లాడితే చాలు ఉప్పొంగి పోతున్నారు. ఈ ఆనందము ఎక్కడనుంచి రాగలదు? కేవలం వారి విశ్వాసంతోనే ఇది అభివృద్ధి అవుతున్నది. కనుక వారి విశ్వాసంతోనే కోరికలు అన్నికూడను సఫలీకృతం అవుతున్నవి.

srisathyasaivachanamrutam

ఈ విధమైనటువంటి విశ్వాసాన్ని భారతీయులు కూడ పెంచుకోవాలి. భారతీయసంస్కృతి చాలా పవిత్రమైనటువంటిదనే విశ్వాశాన్ని పెంచుకోవాలి. కల్చర్ అంటే ఏదో హాస్యంగా ఈనాటి మానవుడు దానిని అలక్ష్యం చేస్తున్నాడు. ఏమిటి కల్చర్? ఏమిటి కాస్టు? కాస్ట్ అంటే కల్చర్ అంటే వారికి, ఈనాటికి కూడను ఎంత గొప్ప మేధావులు అయినప్పటికిని వారికి తెలియటం లేదు. Caste of Humanity, religion of Love, language of Heart. ఈ సత్యాన్ని వారు గుర్తించుకోవడానికి ప్రయత్నించటం లేదు. ఏమిటి మన కాస్ట్? కాస్ట్ ఆఫ్ హ్యుమానిటి! నువ్వు, నేను అందరుకూడ ఒక్కటే.

కల్చర్ ఆఫ్ లవ్! ప్రతి మానవునియందు కూడ నాస్తిక, ఆస్తిక, యాస్తిక, అనాస్తిక-అందరియందు కూడను ప్రేమ ఉంటుంది. ప్రేమ లేనటువంటి మానవుడు జగత్తులో కాన రాడు. కేవలం మానవునికే కాదు, పశుపక్షి మృగాదులలో కూడా ప్రేమ ఉంటుంది.

**యూనిటీ-ప్యూరిటీ-డివినిటీ**

ఒక గోవు బిడ్డ పుట్టిన తక్షణమే ఆ మాయతో కప్పు కొనియున్న దాన్ని తాను నాకి, నాకి పరిశుద్ధము చేస్తుంది. అది క్లీన్ చేసిన తక్షణమే ఆ దూడ లేస్తుంది. అంతవఱకు అది లేవదు. అనగా పరిశుద్ధము అనేటువంటిది చాలా అవసరము. కనుకనే 'క్లీన్‌లీనెస్ అనేటువంటిదే గాడ్లీనెస్' ఆ క్లీన్లీనెస్ అనగా పరిశుద్ధము మనలో అభివృద్ధి కావాలి. ప్యూరిటీ అనేది ఎట్లా మనలో అభివృద్ధి అవుతుంది? యూనిటి చేరినప్పుడే ప్యూరిటి వస్తుంది. యూనిటి వల్ల ప్యూరిటి లభ్యమవుతుంది. ప్యూరిటి వల్ల మనకు డివినిటి ప్రాప్తిస్తుంది.

ఈనాడు యూనిటిలేదు, ప్యూరిటి లేదు, డివినిటి లేదు. ఓన్లీ కమ్యూనిటి, ఎనిమిటి-ఈ రెండు కూడ పెంచుకుంటూ వస్తున్నారు. ఈ ఎనిమిటి ఎక్కడ వస్తుందో అక్కడ మానవత్వం పోతుంది. మానవత్వమే లేదు. పశుత్వంకంటే రాక్షసత్వం పెరిగిపోతున్నాది. ఈ రాక్షసత్వం పెరిగిపోవటం చేతనే మానవత్వం క్షీణించి పోతున్నాది. ఆకారం మానవాకారమే గాని చర్యలంతా దానవ చర్యలు. కనుక మనము ఈ దానవ చర్యలను దూరం చెయ్యాలి. మానవత్వంనుంచి దైవత్వానికి మనం ప్రవేశించాలి. అప్పుడు ఇది సత్యమార్గం అవుతుంది.

sri sathyasaivachanamrutam

కనుక దీనిని పురస్కరించుకొనే వేదము-సత్యం వద, ధర్మం చర. ఇది ఏమి శ్రమించవలసినటువంటిది కాదు. ఉన్నది ఉన్నట్లు చెప్పడం ఎంత సులభం!! సత్యం చెప్పడం చాలా సులభం. అసత్యం చెప్పాలంటే చాలా యోచన చెయ్యాలి. చాలా కష్టపడాలి. ఎంతో కష్టపడి చెప్పినప్పటికిని అది మరి అసత్యంగానే రూపొందుతుంది. ఇన్ని విధాల శ్రమతో కూడినటువంటి అసత్యానికి మనం ఎందుకు పాలు బడాలి. సులభంగా సత్యాన్ని చెప్పు. ఒకవేళ కలిగితే కష్టం కలుగవచ్చును. కానీ నీకు సుఖమే అగుపడుతుంది. కనుక సత్యమార్గములో ప్రవేశించు, ప్రయాణించు.

ఆ సత్యమును ఆధారం చేసుకున్నటువంటిదే ధర్మము. సత్యము అనే పునాదులుపైన నిలచినటువంటిదే ఈ ధర్మము అనే గోడ. సత్యమనేది లేకపోతే ఈ గోడ ఉండదు. కనుక సత్యధర్మములు రెండింటియందు కూడా శాంతియొక్క తత్వంను అభివృద్ధి పరచుకోవాలి. శాంతి సులభంగా మనకు లభ్యం అవుతుంది. ఈ సత్య, ధర్మ, శాంతులందు ప్రేమతత్వం పెంచుకోవాలి.

Love is GOD, Live in LOVE.

**(తేదీ 25-04-1998న పూర్ణచంద్ర సభామంటపములో భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasaivachanamrutam